"నీకీ కథ తెలుసా?" అని అడిగాడు ఉమాపతి.

"వద్దు" అన్నాను.

"అక్టోబర్ 4, 1687 నుంచి 7వ తారీఖు దాకా మెడ్రాస్ బీచి మీద పెద్ద తుఫానొకటి లేచింది" అని మొదలుపెట్టాడు ఉమాపతి. ఎనిమిదవ తారీఖున ఫోర్ట్ సెయింట్ జార్జి పక్కగా షికారు కెళ్ళిన నథానియల్ హిగ్గిన్సన్ అనే ఒక సివిల్ ఉద్యోగికి ఆ తుఫానుతో దెబ్బతిన్న 'లాయల్ ఎడ్వంచర్' అనే పెద్ద నౌక శిధిలాలు దొరికాయి. ఈ నౌకలో సయాం రాజు ముఖ్య మంత్రి కాన్‌స్టెంట్ ఫాల్కన్ తన రాజు తరఫున ఇంగ్లాండ్ రాజుకి ఒక బంగారు

ఫ్రెంచి పాదరి దాన్ని హిగ్గిన్సన్ చేతుల్లోంచి లాక్కుని వెళ్లిపోయాడు" అని ఆగిపోయాడు ఉమాపతి.

"బావుంది. ఇక నేవెడతా"నని లేవబోయాను. అప్పటికి ఏడు కావస్తోంది. క్లబ్ వరండాలో మేమిద్దరమే ఉన్నాము. మిగతావారంతా లోపల బిలియర్డ్స్ గదిలోనూ, చిట్లపేక హాల్లోనూ, కాంటీన్ లోనూ కాలక్షేపం చేస్తున్నట్లున్నారు. ఏడుంపావుకి నా కోసం ఒక స్నేహితుడు అక్కడికి వస్తానంటే బిలియర్డ్స్ గది నుంచి కాంటీన్ ద్వారా క్లబ్ వరండాకి చేరుకున్నాను. ఉమాపతి అంతకుముందే అక్కడ కూర్చుని ఉన్నాడు. కుశలప్రశ్నల

కానీ తర్వాత మనసు మార్చుకున్నాడు..."

"నీకెలా తెలిసిందా?" అని అడక్కుండా ఉండలేకపోయాను.

"రహస్యంగా పెట్టెని ఇంగ్లండ్ తీసుకు వెళ్లిపోదామనుకున్నాడు. తన దేశానికి బయలుదేరే దాకా దాన్ని ఎలా జాగ్రత్త దాచటం అనేది ఒక సమస్య అయి ఉరుకుంది. ఏమి చెయ్యాలా అని జాగ్రత్తగా ఆలోచించాడు. చివరికి దానిని ఒక రాత్రి వేళ దూరంగా ఎక్కడయినా దాచి పెట్టి తర్వాత తీసుకుందామని నిశ్చయించుకున్నాడ నిశ్చయించుకున్నాడు కాని ఎక్కడ దాచి పెట్టడం? బాగా ఆలోచించి ఒక నిర యానికి వచ్చాడు, "అని చెప్పటం ఆ పాడు





# పాతకథ

**జి.రామలింగం**

పెట్టెని పంపాడు. ఇదికాక మరికొన్ని కానుకలూ పంపాడు. ఇవన్నీ కొట్టుకుపోయి నట్లు ఒక ఫ్రెంచి పాదరి ఫిర్యాదు చేశాడు. బంగారు పెట్టె దొరకనే లేదుట. కాని దాని కోసం, తక్కిన వస్తువుల కోసం సముద్ర తీరాన్ని ఎందరు గాలించారో లెక్కలేదు! అయితే, బంగారు పెట్టెలో—" ఇంకా చెప్పుకుపోతున్న ఉమాపతి మాటకి అడ్డు వచ్చాను,

"ఇది చరిత్ర క్లాసా?"

" బంగారు పెట్టెలో ఉన్నవాటి జాబితా హిగ్గిన్సన్‌కి దొరికింది. దొరికిందన్న మాటేకాని చదవలేకపోయాడు వింటుంటావా, ఆ సమయంలో పక్కనే ఉన్న

బదులు నేరుగా కథ చెప్పటం ప్రారంభించాడు. లోపలెక్కడయినా కూర్చోవచ్చుగదా అని లేచిన నన్ను ఆపేశాడు.

"కూర్చో అశీర్వాదం! కథ సశేషమని గ్రహించకపోతే ఎలా?" అని బలవంతంగా కుర్చీలోకి తోసేశాడు.

"పోనీ మిగతా పైవార మెప్పుడయినా వినమంటావా?" అని నిరాశగానే అడిగాను.

ఉమాపతి నా ప్రశ్నకి సమాధానం ఇవ్వకుండా, "లాయల్ ఎడ్వెంచర్‌తో విలియం మార్లో అనే అతనూ ప్రయాణం చేశాడు. నౌక వదిలి ఒడ్డుకి వచ్చేసేప్పుడు బంగారు పెట్టె అతని చేతుల్లో పడింది. దానిని అధికారులకి ఇచ్చేద్దామని ముందనుకున్నాడు —

ఉమాపతి.

"ఇప్పుడు నన్నేం చెయ్యమంటావు?" అని నేనన్నాను.

ఉమాపతి మళ్లీ మొదలు పెట్టాడు, "బంగారు పెట్టెని అసలు మార్లో తెరిచి చూశాడా? అందులో ఏమేమి వస్తువులు ఉన్నాయి? ఈ ప్రశ్నలు ఇప్పుడు వెయ్యక. పెట్టెని మార్లో ఎక్కడ దాచాడని అడుగు. అడిగావంటే నేరుగా సమాధానం ఇవ్వలేను." మార్లో తను అనుకున్నట్లుగానే దాన్ని దాచాడు. దాచిన మర్నాడు పాము కరిచి చచ్చిపోయాడు. అతనికి సంబంధించిన సామాను కొంచెం ఇంగ్లండ్ పంపించేశారు. కొంత ఇక్కడ మిగిలిపోయింది. వాటిని

తాలూకు మ్యూజియంలో ఉంచారు, తర్వాతి అధికారులు, 1965లో, అంటే మార్లో చచ్చిపోయిన —ఆ! ఉ! — సంవత్సరాలకి మా స్నేహితు డొకాయన తన చరిత్ర పరిశోధనం సందరంలో వాటిని చూడటం జరిగింది

"కొన్నిరోజుల దాకా అతనికేమీ అనుమానం కలగలేదు కాని అమాంతంగా ఒక వాడు ఒక కాగితం మీద రాసి ఉన్న కొన్ని వాక్యాలు, గిరుకుళ్లు అతనిలో ఒక చిత్రమయిన ఊహని రేకెత్తించాయి. బంగారు పెట్టె దొరక్కపోవటానికీ, మార్లో గిరుకుళ్లకీ సంబంధం ఏమయినా ఉన్నదా? అంతేకాక, అసలు మార్లో ఆ పెట్టెని దాచటానికి కారణం ఏమయి ఉంటుంది? మామూలు చరిత్ర పరిశోధన వెనకబడింది. మా స్నేహితుడు రాత్రింబవళ్లు దీన్ని శోధించడం మొదలుపెట్టాడు."

"పరీక్షలు పాసవ నక్కర్లేదనుకున్నాడా?" అన్నాను ఆపుకోలేక.

"రిసర్చి స్టూడెంటని గ్రహించలేక పోయావు." అని గంభీరంగా సమాధానం ఇచ్చాడు ఉమాపతి. "అతని ఈ పరిశోధవలు వృధా కాలేదు.

"ఫోర్టుకి దక్షిణంగా కొన్ని మైళ్ల అవతల ఒక ఇంగ్లీషు దేశస్థుడి బంగళా ఉండేది. అతనికీ మార్లోకీ కొంచెం పరిచయం ఉండేదిట. అతన్ని వెళ్లి చూసి వచ్చే మిషతో అతని ఇంటికి వెళ్లి మార్లో ఆ పెట్టెని అక్కడ పాతిపెట్టి వచ్చి ఉండాలి అని మా స్నేహితుడు నిశ్చయించుకున్నాడు"

ఇంతలో, "ఆశీర్వదం" అనె పిలుపు వినబడింది. కామరాజు అలవాటు ప్రకారం ఆలశ్యం చెయ్యకుండా సరయిన వేళకే వచ్చాడని సంతోషిస్తూ, "ఉమాపతీ! కామరాజుతో బయటి వెళ్లిరావాలి. మిగతా కథ మరోసారి వింటాలే" అని లేచి నుంచున్నాను. ఇంతలో మమ్మల్ని సమీపించిన కామరాజు, "ఆశీర్వాదానికి మన కథ చెప్పావా ఉమాపతీ?" అని కొంచెం నెమ్మదిగా అడిగాడు.

"నీకూ తెలుసేమిటి దాని సంగతి?" అని ఆశ్చర్యంగా అడిగాను నేను.

ఉమాపతి చిరునవ్వుతో సమాధానం ఇచ్చాడు.

"ఏం కామరాజూ ఇదంతా ఏమిటి కాస్త చెప్పు!" అని కామరాజుని అర్థించాను

"నిన్నిక్కడ కలుసుకుంటావని చెప్పిందెందుకనుకున్నావు? ముందు ముందు అంతా నీకే స్పష్టం కాగలదు. తొందరపడకు .." అని ఉమాపతి కామరాజు వైపు తిరిగి, "కె. కె." (పేరులోని ఇంగ్లీషు అక్షరాలని వాడటం ఉమాపతి ఈ ఊర్లో నేర్చుకున్న అలవాటు) 'ఇక మనం వెడదామా. దారిలో ఆశీర్వాదానికి అన్నీ వివరంగా చెప్పొచ్చు!" అన్నాడు.

పది నిముషాల తర్వాత మేము ముగ్గురం అడయారు వంతెన దాటుతున్నాము. మంచి వెన్నెల కాస్తోందేమో నది, దూరంగా సముద్రం మెరిసిపోతున్నాయి. వీధుల మీద మెర్క్యురీ దీపాలు ఇంకా ప్రకాశంగా మెరుస్తున్నాయి.

"ఇంకా ఎంత దూరమోయ్ ఉమాపతీ?" అని అడిగాను. అంతకుముందే అతన్నీ, కామరాజుని ఇదంతా ఏమిటి, ఎక్కడికి వెడుతున్నట్టు అని అడిగాను. కామరాజు సమాధానాలన్నీ ఉమాపతినే అడిగి తెలుసుకోమని సలహా ఇచ్చాడు. ఉమాపతి నేను అడిగిన దానికి దేనికీ సరిగ్గా సమాధానం ఇవ్వకుండా, నువ్వే చూస్తావు కాస్త వోపిక పట్టమని తప్పించుకున్నాడు. అయినా నేను నిరాశపడకుండా మళ్లీ మళ్లీ అడుగుతూనే వచ్చాను.

"మరో అయిదు నిముషాల్లో నీకే తెలిసిపోతుంది." అన్నాడు కారు నడుపుతున్న కామరాజు. అప్పటికే గాంధినగరం దాటి ఒక పక్కరోడ్డు మీద ప్రయాణం చేస్తున్నాము. వీధి దీపాలు క్రమంగా తగ్గిపోయి అసలే మాయమయ్యాయి వెన్నెలలో నల్లగా కనిపిస్తున్న చెట్లలో నుంచి అప్పుడప్పుడూ మసకగా దీపాల వెలుగు కనిపించి మాయం అవుతూ ఉండేవి. హఠాత్తుగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్ల మాంద్యం తగ్గిపోయి ఒక బయలు ప్రదేశంలోకి వచ్చాము. అప్పటికి చంద్రుడి కాంతి బాగా ఎక్కువ అయింది ఆకాశంలో మబ్బు లు కనిపించటమే లేదు. చుట్టూ కలయ చూశాను. మేము ప్రయాణం చేస్తున్న రోడ్డు మైలు, అరమయిలు దూరం తర్వాత ఆగిపోయినట్టు కనిపించింది నాకు. అక్కడ ఒక గేటు అస్పష్టంగా కనిపిస్తోంది. గేటు కలిసి ఉన్న కంచె కాంపౌండ్ వాల్ అయి ఉండవచ్చు. వెంబడే చెట్లు మందంగా ఎదిగి ఉండటం వల్ల లోపల ఇల్లు దీపాలు చాలా మసకగా కనిపిస్తోంది. మాకు కొద్దిగా ఎడంవైపుగా సముద్రం ఉన్నట్టు అప్పుడప్పుడు కనిపించి మాయం అవుతున్న అలల మీది తెలుపు వల్లా, కదలికలతో మెరుస్తున్న నీటి వల్లా తెలుసుకున్నాను కామరాజు కారు వేగం తగ్గించి, హెడ్‌లైట్లు ఆర్పేసి నెమ్మదిగా గేటుకి వంద గజాల దూరంలో ఆపాడు. ఇంజన్ ఆగటంతో సముద్ర ఘోష బాగా వినిపించటం ప్రారంభించింది.

"ఆ ఇల్లెవరిదో తెలుసా?"అని అడిగాడు ఉమాపతి నన్ను.

"అదా! ఏమో" అన్నాను సందేహంగా

"ఇంతేనా నీ తెలివి! కాస్త ఆలోచించి, చెప్పు" అని మళ్లీ అన్నాడు ఉమాపతి కవ్విస్తున్న ధోరణిలో.

"దిగి నడిచి వెడదాంరా, అప్పుడయినా అర్థమవుతుంది ఆశీర్వాదానికి" అని కామరాజు తలుపు తెరిచాడు. ముగ్గురం కారు దిగాము. సముద్రం గాలి వేగంగా మా మొహాల మీదికి కొట్టింది. నిశ్శబ్దంగా గేటు వద్దకి చేరుకున్నాము. అది లోపల ఉన్న స్థలానికి ముఖ్యద్వారం కాదని దగ్గిరకి వెళ్లిన కొద్దీ అర్థం చేసుకున్నాను. అంతేకాక అది నాకు తెలిసినదిలాగే కనిపించింది.

"ఇప్పటికయినా గుర్తు పట్టావా?" అని ఉమాపతి రహస్యంగా అడిగిన ప్రశ్నకి ఉలిక్కిపడ్డాను. ఇంతలో గేటుకి చాలా దగ్గరగా వచ్చేశాము. దాని కటకటాలలోంచి లోపలికి తొంగిచూశాను. కొన్ని ఫర్లాంగుల అవతల పెద్ద ఇల్లు కనిపిస్తోంది. గేటు పక్కన నివాస స్థానాలు లేకపోయినా ఆ ఇంటికీ గేటుకీ మధ్య చిన్న గుడిసె లాంటి ఇల్లేదో ఉందనిపించింది. ఇంటికి ఒకపక్క ఫుట్‌బాల్ గ్రౌండ్ అంత బయలుప్రదేశం, దాని అవతల వైపు తెల్లగా కనిపిస్తున్న ఏదో కట్టడాలూ గుర్తు పట్టగలిగాను.

"హో హో ఇదా"అని గట్టిగా మాట్లాడబోతున్న నన్ను, "ఉష్! చప్పిడి చెయ్యకు" అని వారించాడు ఉమాపతి. ఇంతలో రెండు మూడు పెద్ద కుక్కల మొరుగుడు మాకు వినిపించింది. ఎవరో వాటిని అరవంలో గదమాయించిన శబ్దాలు కూడా అవ్యక్తంగా వినిపించాయి. ఒక నిముషంలో అవరించిన నిశ్శబ్దంలో సముద్రం హోరు, ఉత్తర వైపు నుంచి దిగబోతున్న ఒక విమానం మోత మాత్రమే వినిపించాయి. ముగ్గురం అనాలోచితంగా ఆటుకేసి చూశాము. నక్షత్రాల మధ్య విమానం రంగు రంగుల లైట్లు నెమ్మదిగా నేల వైపుకి దిగుతూ కనిపిస్తున్నాయి.

# పాత కథ

"ఇక పోదాం, రా!" అని కామరాజు మళ్ళీ కారు వైపుకి దారితీశాడు. మావెనుక హఠాత్తుగా సంగీతం ఏదో వినిపించి ఆగి పోయింది. ఇంట్లో కిటికీ ఏదో తెరిచి మూయటం వల్ల అయి ఉంటుందని గ్రహిం చాను. తిరిగి కారులో కూర్చున్న తర్వాత ఉమాపతి సిగరెట్టు వెలిగించి పొగ రెండు మూడుసార్లు వదిలిన తర్వాత, "సుబ్బయ్య ఇంటికి నువ్వెప్పుడప్పుడూ వెడుతూ ఉంటా వని తెలిసే ఇట్లా తీసుకువచ్చాము. ఈ ప్రాంతాలలో మొక్కల కోసం బాటని ప్రొఫెసర్లు తిరుగుతూ ఉంటారు సుబ్బయ్య కొడుకు మేయప్పకి నన్ను ప్రొఫెసర్ తర పున వచ్చినట్లు పరిచయం చెయ్యి. అతని తోటలో కొన్ని అపురూపమయిన చెట్ల మొక్కలు ఉన్నాయని విన్నానని వాటి మీద పరిశోధనలు కాలేజిలో జరుపుతున్నారనీ,, వాటి కోసం వెతకటానికి అనుమతించవల సిందని అడుగుతాను. నువ్వు ముందు దీనికి ఒప్పుకో. తర్వాత అన్నీ అర్థం అయ్యేట్లు చెప్తాను" అన్నాడు.


నేను వెంటనే సమాధానం ఇవ్వలేదు. ఉమాపతి చెప్పిన దానిని గురించి ఆలో చించాను. సుబ్బయ్య కొడుకు మెయ్యప్పన్ నా దగ్గిర చదువుకున్నాడు. ఎం. ఎస్. సీ. పూర్తి చేసి మా డిపార్టుమెంటులోనే పి. హెచ్‌డి. కూడా చేద్దామనుకున్నాడు గాని అతని తండ్రి అతన్ని విదేశాలకి పంపే శాడు. తిరిగి వచ్చిన తర్వాత పెద్ద పరిశ్రమ ఒకటి ప్రారంభించటానికి పూనుకున్నాడు మెయ్యప్పన్. అది ఉపయోగంలోకి రావ టానికి మరో సంవత్సరమయినా గడుస్తుంది కాని పాత పరిచయం పురస్కరించుకుని రసాయనిక శాస్త్రంలో సందేహాలని తీర్చు కొనటానికి, లైబ్రరీలో పుస్తకాలు చూసు కొనటానికీ మెయ్యప్పన్ వచ్చిపోతూ ఉండే వాడు. ఒకసారి అతని స్నేహితుడి తమ్ముడికి మార్కులు కూడా వేశాను! ధనాశతో మాత్రం కాదు. మెయ్యప్పన్ ఇంట్లో ఏదయినా విశేషం జరిగితే నన్ను పిలవటం అతనికి అలవాటు. నా కింద విద్యార్థి అని పేరేగాని మా ఇద్దరికీ పది సంవత్సరాల తేడా కూడా లేదనుకుంటాను.

"ఏం, మాట్లాడవేం?" అని అడిగాడు కామరాజు. అతనూ ఉమాపతీ, ఇద్దరూ నాకు ఆప్తమిత్రులే. ఉమాపతి డాక్టరు. ఎం. డి.కి రిసెర్చి చేస్తున్నాడని పేరు. కాని పెద్ద అభివృద్ధి సాధించినట్లు నాకు అని పించదు. కామరాజు తన తండ్రితోబాటు కాంట్రాక్టులు వెలగబెడుతున్నాడు. ఆయన పేరు మోసిన కాంట్రాక్టరు కాబట్టి అతని ప్రయత్నం అంతగా అవసరం లేకపోయింది. ఉమాపతి చిన్నప్పటి నుంచీ నాకు తెలుసు, కామరాజు పరిచయం మొదటిసారిగా క్లబ్‌లో అయింది. క్రమంగా పరిచయం స్నేహంగా మారింది. "కాలేజి ప్రొఫెసర్లు క్లబ్‌లకి వస్తారా?" అని మంచి టెన్నిస్ ఆటగాడయిన కామరాజు కొంచెం ఆశ్చర్య పోయాడు కాని నేను వారానికి రెండుమూడు సార్లకన్నా రానని తెలిసిన తర్వాత, బిలి యర్డ్స్ గది, కాంటీన్ ఇవి రెండే నాకు అక్కడి ఆకర్షణలు అని తెలిసిన తర్వాత ఆశ్చర్యం తగ్గించుకున్నాడు.

"అలాగే, కాని ఇప్పుడు కథంతా చెప్పు. నన్ను మాత్రం గొడవల్లో ఇరికించక" అన్నాను." ఇంతకీ మార్లో బంగారు పెట్టెని సుబ్బయ్యతోటలో పారేశాడంటా వంతేనా?"

* * *

మర్నాడు పొద్దునే ఏడున్నరకి మేము ముగ్గురం, 'చరిత్ర పరిశోధన' జరుపు తున్న ఉమాపతి స్నేహితుడు వయ్యాపురి, కామరాజు కార్లో సుబ్బయ్య ఇంటికి బయల దేరాము. వయ్యాపురి నాకు పూర్తిగా తెలి యని మనిషికాదు. మా కాలేజీలో రిసెర్చి చెయ్యకపోయినా ఎప్పుడయినా కనిపిస్తూ ఉండేవాడు. ఉమాపతికి స్నేహితుడని నాకు తెలుసు. ఒకటి రెండుసార్లు మాట్లాడు కున్నామేమో కూడా. అతను మాకు చెప్పినది ఇది: మార్లో కాలంలో ఈ ప్రాంతాలలో ఏ ఇంట్లో అతని మిత్రులు ఉండేవారో, అసలు ఆ మిత్రులు ఎవరో, వారి ఇల్లు ఇప్పుడు ఉందో లేదో ఊహించలేకపోయా డుట. ఇంకా, ఇంకా శోధించగా మార్లో 'బుల్', 'టెంపుల్' అనే పదాలు వాడిన పద్ధతిని బట్టి ఏదోనంది విగ్రహం కల మడి ప్రాంతంలో పెట్టెని దాచి ఉంటాడనీ తోచిందిట. కాని ఏ దేవాలయమని వెతుకు తాడు? ఊర్లో దేవాలయాలలో ఉండటం అసంభవం. ఇవి చాలాకాలంగా జనంవచ్చి పోతూ ఉండేవి, అక్కడ భూస్థాపితం చెయ్య డం జరిగే పనికాదు. మహాబలిపురంలో నంది మరీ దూరం! విలియం మార్లో 'దక్షిణంగా' వెళ్ళినట్లు రాశాడు అందుకని మైలా పూర్‌కి అవతల ప్రదేశాన్ని, సముద్రతీరం దగ్గరగా ఉన్నదాన్ని, గురించి ఆలోచిస్తే మంచిదనుకొన్నాడుట. ఇలా అనుకున్న రెండు మూడు రోజుల్లో అతనికి మరొక 'ఆధా రం' లభించింది. ప్రస్తుతం సుబ్బయ్య ఇల్లు ఉంటున్న ప్రాంతంలో 17 వ శతా బ్దంలో జాన్ క్రిస్టోఫర్ యేల్ అనే క్రైస్తవ మత ప్రచారకుడు తన నివాసం ఏర్పరచు కున్నట్లు ఎక్కడో ఉందిట. అతను, అంటే యేల్, తన ఇంటికి దగ్గరే ఒక 'రూయి న్డ్ పాగాన్ టెంపుల్' ఉన్నట్లు చెప్పే వాడుట. తర్వాత యేల్ ఆ ప్రదేశం నుంచి ఎందుకో మారిపోయాడుట. ఇతను మార్లోకి తెలిసిన వ్యక్తి ఎందుకు కాకూడదని వయ్యా పురికి అనిపించింది. ఆ ప్రాంతాలన్నీ గాలిం చటం ప్రారంభించాడు. ఒక రోజున సుబ్బయ్య ఇంట్లో శిథిలాలయం ఏదో



ఉందని అక్కడి మనిషి ఎవరో అనుకుంటుటూ ఉండగా విన్నాడు. దానిని పరిశోధించాలని అనుకున్నాడు. కాని ధైర్యంగా వెళ్లి, మీ ఇంట్లో గుడి ఉందని విన్నాను దానిని చూడవచ్చునా? అని సుబయ్యని అడగ లేననుకున్నాడు. అదీకాక దేవాలయ పరిశోధనలు జరిపితే బోలెడు జనం పోగవ వచ్చునని అతని అభిప్రాయం చివరికి నన్ను పట్టుకున్నారు.

ఈ వివరాలన్నీ నాకు వయ్యాపురి చెప్పే సరికి మేము సుబ్బయ్య ఇంటికి రానే, వచ్చాము. అంటే, ముందురోజు చూసిన గేటు వైపుకాదు అవతల వైపు సుబయ్యా 'తోట' వైశాల్యం కనీసం రెండువందల ఎకరాలు ఉంటుంది. వచ్చిన పావుగంటలో మెయ్యప్పన్ ఇచ్చిన కాఫీ పుచ్చుకుని తోట లోకి బయలుదేరాము. మెయ్యప్పన్ నేను చెప్పినది నమ్మి, కావలసినంత సేపు మొక్కల కోసం వెతుక్కోమన్నాడు మాకు దొరికిన మొక్కలు వినియుక్త రసాయన శాస్త్ర సందర్భంలో పనికి వచ్చేట్లయితే తను పరిశ్రమ ప్రారంభించటానికి సిద్ధం అంటూ వచ్చాడు.

తోటలోకి బయలుదేరేముందు ఏదో గుర్తుకి వచ్చినట్లు వయ్యాపురి, "మీ కాంపౌండ్‌లో పాడుబడిన దేవాలయా లున్నాయట చూడవచ్చునా?" అని అడిగాడు

"పాడుబడిన దేవాలయాలా? మా కాంపౌండ్‌లోనా? ఏవీ లేవే!" అన్నాడు మెయ్యప్పన్ ఆశ్చర్యంతో. ఉమాపతి, వయ్యాపురి ఈ సమాధానం విని తమాయించుకున్నా కామరాజు తెల్లబోవటం గమనించాను.

"సరేలెండి. ఎవరో ఏదో అంటే విని అడిగాను. రా, ఉమాపతీ, మీ ప్రొఫెసర్‌కి కావల్సిన మొక్కల్ని వెదుకుదాము" అని వయ్యాపురి మమ్మల్నందరినీ బయటికి తోలుకు వెళ్లిపోయాడు.

"వచ్చిన తర్వాత మొక్కల కోసం వెతికి నట్లు నటించకపోతే ఎలా? అంత దిగాలు పడకండి" అని నచ్చచెప్పబోయాడు కొంత దూరం తోటలోకి వెళ్లిన తర్వాత.

"చాల్లేవోయ్ పెద్ద చరిత్ర పరిశోధకు డివి దొరికావు! ఇప్పుడు ఈ ఎండలో నాటకం వెయ్యాల్సి వస్తోంది." అని ఉమాపతి వణికాడు. ఇంతలో మెయ్యప్పన్ పనిమనిషి ఒకతను నన్ను చూసి పలకరించటానికి, వచ్చాడు. అతని రాకతో ఉమాపతి, వయ్యాపురి వాదం తప్పిపోయింది. ఎలాగయితేనేమి సని మనిషిని కొంత టిక్కెట్టు ఇచ్చి పంపి శాను

"ఇప్పుడెటు వెళ్లి వెతుకుదాం?" నీరసంగా అడిగాడు కామరాజు.

సముద్రం వైపుగా వెడితే గాలయినా వీస్తుంది పదమన్నాడు ఉమాపతి. నలుగురం తూర్పువైపు కాంపౌండ్ గోడ వైపుగా నడిచాము. అటువైపు చెట్లు కూడా అనుకున దానికంటే దట్టంగానే ఉన్నాయి. దగ్గిరికి వెళ్లగా మరొక ఎదురు చూడని వైఖరి కనిపించింది. అక్కడ నేల చాలా ఎగుడు దిగుడుగా ఉండి నడవటమే కష్టమయింది. కామరాజు విసుక్కోవటానికి మితం లేకుండా పోయింది. ఉమాపతి కూడా అతన్ని వారించ లేదు.

"ఇక వృక్షశాస్త్ర పరిశోధన చాలు, ఆ చెట్టునీడ కింద కూచుందాం" అన్నాను, నేను, ఒక దట్టంగా ఎదిగిన మామిడి చెట్టు నీడని చూపించి, అప్పటికే ఎండ బాగా అధికం అయింది మా చుట్టూ ఎన్నో శ్రుతులలో పాడుతూ ఈగలు, జోరీగలు ఇతర కీటకాలూ తిరుగుతున్నాయి. అనాలోచితం వెనక్కి తిరిగి సుబ్బయ్య ఇంటి వైపు చూశాను. ఆ ఇంటికి నేను అన్నిసార్లు వచ్చి వెళ్లినా నాకు కనిపించిన దృశ్యం కొంచెం ఆశ్చర్యం కలిగించింది. ఇద్దరు వ్యక్తులు మా దిక్కుగా, వేగంగా గుర్రాల మీద వస్తున్నారు సమీపించిన కొద్దీ అందులో ఒకవ్యక్తి ఎర్రని చొక్కా వేసుకున్నఅమ్మాయి అని తెలుస్తూ ఉంది. రెండవ మనిషి కొంచెం వయసు మీరిన పురుషుడు.

"ఎవళ్లవరోయ్?" అని నా వెనకాల నుంచి అడిగాడు ఉమాపతి.

"అమ్మాయెవరో తెలీదుకాని,అబ్బాయి మాత్రం ఒక రిటయిర్డ్ ఆర్మీ ఆఫీసర్. మేజర్ జనరల్ అనుకుంటాను"అని చెప్పాను. ఇంతలో పెద్ద డెక్కల చప్పుడుతో ఇద్దరు అశ్వికులూ మమ్మల్ని బాగా సమీపించారు. అమ్మాయిని అంతకుముందు నేనెప్పుడు చూడలేదు. సుబ్బయ్య ఇంట్లో చాలా గుర్రాలు ఉంటాయి. ఆయన స్నేహితులూ, మెయ్యప్పన్ స్నేహితులూ తరుచు తమ మిత్రబృందాలతో గుర్రపు స్వారీకి వచ్చి వెడుతూ ఉంటారని నాకు తెలుసు. ఈమె ఎవరో 'రైడింగ్ ఎన్‌తూసియాస్ట్' గావు ననుకున్నాను, అంతే. కాని, కామరాజుకి, ఆమె తెలిసి ఉంటుందని ఊహించలేదు. ఎందుచేతనంటే మమ్మల్ని చూడగానే ఆమె మొహం లోముందుఆశ్చర్యం, తర్వాత కొంచెం సంతోషం కనిపించాయని పించింది. రొప్పుతున్న గుర్రాలని ఆపి, "గుడ్ మార్నింగ్ మిస్టర్ రాజు!" అని నాజూకుగా కేక వేసింది. మనిషి పెద్ద అందగత్తె కాకపోయినా సన్నగా, ఆకర్షణీయంగానే ఉంది

"హలో!" అన్నాడు కామరాజు కంగారుగా వెనక్కి తిరిగి చూశాను. కొద్దిగా తికమక పడుతున్నాడనిపించింది.

"ఏమిటిలా వచ్చారు?"అని ఆమె ఇంగ్లీషులో అడగటంతో మరింత తికమకపడ్డాడు. ఎలాగయితేనేమి, తేరుకుని "మా ఫ్రెండ్



కాయని— లో—చెట్లమొక్కలు సేకరిస్తున్నాడు. అతనితో వచ్చాము'' అన్నాడు.

''వారు నా స్నేహితులు'' అని అందరినీ పరిచయం చేశాడు. ఆమె మాత్రం ఒకసారి తల పంకించి, ''మళ్లీ కలుద్దాం'' అని గుర్రాన్ని తిప్పిదౌడు తీసుకుని వెళ్ళిపోయింది తోడుతో.

''ఎవరు ఇది?'' అని అడిగాడు వయ్యాపురి కుతూహలంతో.

''అది రమాకాంతరావుగారి కూతురు ఇంజనీరింగ్ చదువుతోంది,'' ముక్తసరిగా సమాధానం చెప్పాడు కామరాజా. రమాకాంతరావు పెద్ద 'ఆర్కిటెక్ట్' కామరాజా కంపెనీకి చాలా కాంట్రాక్టులు ఇప్పిస్తూ ఉంటాడు. వారిద్దరి మధ్య చాలా 'వ్యవహారాలు' జరుగుతూ ఉంటాయని కామరాజా నాకు చెప్తూ ఉంటాడు. అంతేకాక తమిద్దరికీ పెళ్లి జరిగితే బాగుంటుందని 'పెద్దవాళ్లు' అనుకుంటున్నారని భయపడేవాడు కూడా.

''బానే ఉందిరా, పెళ్లికి నీ కభ్యంతరమేమిటి?'' అని ఉమాపతి అడిగాడు. అతనికీ ఈ వ్యవహారాల సంగతి నాకు తెలిసినంతా తెలుసు.

''నీ కవసరం!'' అన్నాడు కామరాజా.

''నిన్ను చూసి నవ్వింది గదా?''

''అనవసరమన్నానా!'' కామరాజా వాలకం చూసి ఉమాపతి ఆ ప్రసక్తి వదిలి వేశాడు వేనసలే ఈ విషయాలలో జోక్యం చేసుకోను. వయ్యాపురి లౌక్యంగా మాట మార్చి వేశాడు. ''రండి, మొక్కలేరుదాం!'' అని పురమాయించాడు

అరగంటసేపు ఏవేవో మొక్కలు పూడపీకాము. కాని ఆ పరిస్థితులలో పది గంటలపైగా అయినట్లనిపించింది. దానికితోడు ఎండ కూడా తీవ్రమయింది. తిరిగి వెళ్లేప్పుడు గుర్రాలసావిడివైపు అతివేగంగా రమాకాంతరావు కూతురు ఆమెతోడు స్వారీ చేసుకుంటూ వెళ్లటం చూశాను.

*   *   *

ఆ తర్వాత రెండురోజులూ ఉమాపతి, వయ్యాపురి కనిపించలేదు. నేనూ నాపనిలో మునిగిపోయవును. మూడోరోజుసాయంత్రం మవుంటురోడ్డుమీదుగా నడిచివెడుతవు ఉండగా కారులో వెడుతున్న కామరాజా కనిపించాడు. ''నీకోసమే నీ రూముకి వెడుతున్నా'' అని నన్ను కారులో ఎక్కించి తన ఇంటికి రమ్మన్నాడు. ఉమాపతి, వయ్యాపురి వేరుగా అక్కడికి వచ్చేస్తున్నారని చెప్పాడు. నయావ్‌రాజా ముఖ్యమంత్రి పంపిన బంగారుపెట్టె రహస్యం తేల్చేసుకోవాలన్నాడు.

కామరాజుకి పెద్ద ఇల్లే ఉంది. పోర్టికోలో కారు ఆపగానే మా కంటబడ్డది వరండాలో కూర్చుని ఉన్న రమాకాంతరావు గారికూతురు. ఆమెని చూడగానే కామరాజా కొంచెం దిగాలుపడ్డాడుకాని ఎలాగో నాలుగు మాటలు చెప్పి పనుందని నన్ను పైకి లాక్కుపోయవుడు. పైన ఒక వరెండాలో ఉమాపతి, వయ్యాపురి కూర్చునిఉన్నారు.

''నంది అంటే ఏమిటి?'' అన్నాడు నన్ను చూడగానే ఉమాపతి సగర్వంగా.

''ఏమిటేమిటి నీ మొహం—శివుడి వాహనం'' అన్నాను.

''అదే ఏమిటి?''

''అసలు సంగతేమిటో చెప్పుచంపక'', అని మందలించాను ఉమాపతిని. అతను, వయ్యాపురి ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు. నాకు చిరాకువేసింది ''చెప్తే చెప్పు లేకపోతే మానెయ్! ప్రశ్నలేసి విసిగించక!'' అన్నాను.

''చెప్తా విను. మొదట్నుంచీ మనం నంది విగ్రహం ఉన్న గుడికోసం వెతికాము. అదీలేదు. ఇక ఎలాగా అని ఆలోచించి చూశాము. వయ్యాపురీ, నేనూ సుబ్బయ్య ఇంటివైపుకి మళ్లీ వెళ్లాము. అప్పుడు తెలిసింది, ఆ ప్రాంతాలలోనే 'నందివరం' అనే చిన్న పల్లెటూరు ఉందని! ఆ పల్లెటూరు ప్రాంతంలో శిథిలాలయం కూడా ఒకటుందని తెలుసుకున్నాము......''

''అయితే మారోల్ల బంగారుపెట్టని అక్కడ దాచాడంటావు?'' అని నేనడిగాను ఉమాపతి మాటకి అడ్డంవస్తూ.

''అంటల్లేదుకాని, వెతికిచూస్తే ఏం పోతుందంటున్నాను.''

''ఆ గుడిని చూశారా?''

''చూశాంకాని అంతగా పరీక్ష చెయ్యేలా. నలుగురంవెళ్లి చూద్దామని—''

వయ్యాపురి, ''ఇప్పటికే అయిదున్నర కావస్తోంది. నందివరం వెళ్లటానికి ఇరవయి నిముషాలు పడ్తుంది. రేపు పోదాం. మూడువందల సంవత్సరాలు అనగా ఒకరోజు ఆగలేమా?'' అన్నాడు. కామరాజుకి ఈ ఆలస్యం రుచించలేదుకాని అలాగేనని అయిష్టంగా అంగీకరించాడు. కాఫీ వగయిరాలు అయ్యాక, ''మిమ్మల్ని దిగబెట్టొస్తు రమ్మ''ని తీసుకు వెళ్లాడు. తిరిగి రమాకాంతరావు కుమార్తె—ఆమె పేరు ఉత్పలి అని చెప్పటం మర్చిపోయవును—కంట బడకుండా వెళ్లలేకపోయాము. ఆమె అప్పుడు కామరాజా ఇంట్లో ఆడవారితో ఏదో మాట్లాడుతోంది. ఆమెవాలకంచూస్తే తనూ వెళ్లపోవటానికి సిద్ధంగా ఉందనిపించింది.

''వీళ్లందరినీ దింపటానికి మీరెందుకు వెళ్లటం? నే నెలాగూ వెడుతున్నాను. దింపుతా''నని ఆమె అనటంతో పై అనుమానం స్థిరపడింది. అబ్బే ఎందుకన్నాము మర్యాదగా. చివరికి నేనూ ఉమాపతీ ఒక వైపుకి వెళ్లాలి కాబట్టి మా ఇద్దరినీ కామరాజా దింపేట్లూ, వయ్యాపురి మరొక వైపు వెళ్లాలి కాబట్టి—అతను అమింజీకరయి దగ్గరెక్కడో ఉంటాడు—ఉత్పలి దింపేట్లూ నిర్ణయించుకున్నారు. అంతేకాక, మేము నలుగురం మర్నాడు నాలుగు గంటలకి మా కాలేజిలో కలిసేట్లు నిశ్చయించుకున్నాము.

*   *   *

''రేపు కార్లో నేల తవ్వేపారలూ, పలుకులూ వేయించవోయి'' అన్నాడు ఉమాపతి కామరాజుతో. ''అలాగే'' అని వప్పుకున్నాడు కామరాజా. ఉమాపతి ఉత్పల ప్రసక్తితెచ్చాడు కాని కామరాజా దోరణిచూసి ఆ సంగతి ఎత్తడం మానుకున్నాడు.

సరిగ్గా సాయంకాలం నాలుగుంపావుకి కామరాజా, ఉమాపతీ, కాలేజికి వచ్చారు. వయ్యాపురి పొద్దున్నుంచి కనిపించలేదనీ, ఇక్కడికి వచ్చాడేమో ననుకున్నారనీఅన్నారు, కొంతసేపు చూశాము కూడా కాని ఇక ఆలస్యం అయిపోతోందని ముగ్గురం నందివరం బయలుదేరాము. అమింజీకరయిలో అతని ఇంటికి వెడితే ఆలస్యం అవుతుందని అతను లేకపోతానేమి అనీ, ఎలాగూ మర్నాడు కలుసుకోవచ్చుకదా అనీ వాదించి తీసుకుపోయాడు కామరాజా.

నందివరం చిన్న పల్లెటూరు. రోడ్డు పక్కనే కొన్ని గుడిసెలూ, సరుకు చెట్లతోపులూ, చిక్కిపోయిఉన్న గొడ్లూ అంతకన్నా చిక్కినట్లు కనిపిస్తున్న చిన్న పిల్లలూ నేను ఎదురు చూసినట్లేఉంది. ఉమాపతికి బాగా అరవం వచ్చు కాబట్టి దిగి వెళ్లి ఒక గుడిసెముందు కూర్చుని కునికిపాట్లుపడుతున్న ఒక ముసలివాడిని

(65 వ పేజీ చూడండి)

# పాతకథ

(24వ పేజీ తరువాయి)

ఏమేమో అడిగాడు. చివరికి అతనితో, ఒక అరడజనుమంది చిన్న చిన్న పిల్లలతో, గుంపుగా ఒక చిన్న మట్టిరోడ్డువెంబడే నడిచివెళ్ళాము. తవ్వేసామగ్రి తర్వాత తీసుకు రావచ్చునన్నాడు కామరాజు. ముందు గుడి సంగతి చూద్దామన్నాడు. గాలికి ఈల వేస్తున్న సరుకుచెట్ల నీడలలోనుంచి ఒక ఫర్లాంగు దూరం నడిచివెళ్ళగా 'గుడి' కనిపించింది. అది నిజానికి చాలా చిన్న గుడి.

"ఇది పల్లవుల కాలంనాటిది!" అన్నాడు ఉమాపతి.

"నీకెలా తెలుసు?" అని కామరాజు అడిగాడు.

"ఎలాగేమిటి. చూస్తేనే తెలుస్తోంది!"

"అంత పాతదిగా నాకు కనిపించటం లేదు" అన్నాడు కామరాజు.

"దానిమీద వయసు రాసిలేదుగా!"

"లేకపోతే నీకేం తెలుస్తుంది?"

ఇక ఈ వాదాన్ని ఆపడం మంచిదని నేను, "ముందు దాన్నిచూసి తర్వాత వాదించు కుందామా?" అన్నాను. ఇంతలో మాతో వచ్చిన ముసలివాడు, "పొద్దున కూడా ఒక అమ్మాయి కారులోవచ్చి గుడిని చూసింది. ఈ గుడిని గవర్నమెంటువాళ్ళు కూడా చూసి పోతూ డంటారు. అదిగో వాళ్ళ బోర్డు!" అన్నాడు అరవంలో.

అది ఆర్కెయాలజికల్ డిపార్ట్‌మెంట్‌వాళ్ళ నీలరంగు ఎనామెల్‌ది. ఇంగ్లీషులో. అరవంలో హెచ్చరికలు రాసిఉన్నాయి.

"ఇక్కడ తవ్వితే ఎరెస్టు చేస్తారు జాగ్రత్త! అయినా ఎక్కడని మొదలు పెడ్తాం?" అన్నాడు ఉమాపతి చలోక్తిగా.

మా పరివారంతో గుడి ప్రాకారాలలోకి వెళ్ళాము. ఇంతకుముందే చెప్పినట్లు చాలా చిన్న గుడి. అంతా శిధిలాలుగా ఉన్నాయి. గర్భగుడిలోకూడా ఏమీలేదు.ఎక్కడచూసినా దట్టంగా ఎదిగిన గడ్డి, మొక్కలు పాడు పడిపోయిన దేవాలయం అవస్థని చాటు తున్నాయి.

"ఎక్కడని తవ్వుతాం?" అనడిగాను ముందు.

"అదే నేనూ ఆలోచిస్తున్నాను" అన్నాడు కామరాజు. "దీనికి వయ్యాపురి వస్తేగాని లాభంలేదు. ఇక తిరిగిపోదాం రా—"

"ఎక్కడికి పోయాడబ్బా. రేపెలాగయినా పట్టి తీసుకురావాలి" అంటూ ఉమాపతి బయటికి నడిచాడు. ముసలివాడికి, పిల్లలకి చిల్లరపంచి ఇంటికి తిరుగుముఖం పట్టాము. కామరాజు నేరుగా వయ్యాపురి ఉంటున్న లాడ్జికి వెళ్ళాడు. అక్కడ మాకు చిన్న కవరు ఒకటి అందించాడు లాడ్జిలో ఉన్న ఒకతను. తనకోసం మాలో ఎవరు యినావస్తే ఇవ్వమన్నాడుట వయ్యాపురి. "అర్జంటుగా చెంగల్పట్ వెళ్ళవలసివచ్చింది. రేపుకాని కనిపించను. క్షమించవలసింది" అని ఉంది. "రేపు తిరిగిరాగానే నాకు ఫోన్ చెయ్యవలసింది—కామరాజు" అనే చీటీ ఒకటి అక్కడ వదిలి వచ్చేశాము. అందరం మరుసటిదినం సాయంకాలం కలుద్దామని నిశ్చయించుకున్నాము.

* * *

పది గంటల క్లాసు ముగించుకుని లాబరేటరీలోవచ్చి కూర్చున్నాను. అలవాటు ప్రకారం ఎటెండర్ అందరికీ కాఫీ తీసుకు వచ్చి ఇస్తున్నాడు. కాఫీ చప్పరిస్తూ డిమాన్‌స్ట్రేటర్‌తో కబుర్లు చెబుతూ ఉండగా ఒక అబ్బాయివచ్చి ఒక ఉత్తరం ఇచ్చాడు. గేట్లోఎవరో ఇచ్చి వెళ్ళగా వాచ్‌మన్ పంపాడుట.

చించి చూశాను. ఇంగ్లీషులోఉంది. దాని తర్జుమా ఇలా చెయ్యవచ్చుననిపించింది—

డియర్ మిస్టర్ ఆశీర్వాదం,

మీతో పెద్ద పరిచయం లేకపోయినా ఈ ఉత్తరం మీకే రాయవలసివస్తోంది. మొన్న ఉత్పలతో కారులో వెళ్ళిపోయినప్పుడు ఆమెతో చాలా విషయాలు మాట్లాడవలసి వచ్చింది. మార్లో పెట్టె సంగతి బయట పడిపోయింది. ఆమెకి ఈ నిధివేటఎంతో విచిత్రం అనిపించింది. మర్నాడు ఉదయమే దాని అంతు తేల్చుకోవాలని పట్టుబట్టింది. నన్ను తేలికగా వప్పించిందని చెప్పటానికినేను అంతగా సిగ్గుపడటంలేదు! ఆమె వ్యక్తిత్వం, స్వభావం అటువంటివి. మీతో చెంగల్పట్టు వెడుతున్నానని అబద్ధం కూడా చెప్పాను.

ఉదయమే గుర్రపు స్వారీకోసం సుబ్బయ్య ఇంటికివెళ్ళేప్పుడు నన్నూ వెంట తీసుకు




వెళ్ళింది. అప్పటికి ఇంకా చీకటిగానే ఉంది. నేనూ, ఆమె, ఆమె డ్రయివరు, సుబ్బయ్య ఇంటినుంచి అడ్డుతోవని నందివరం గుడి చేరుకున్నాము. అది శివాలయం. నంది విగ్రహం శిధిలంమాత్రం మిగిలింది—అక్కడ, రాతిచట్టం ఒకటి ఉంటే ఒకప్పుడు నంది విగ్రహం ఉండిఉంటుందని వూహించాను. దాని దానిచుట్టూ తవ్వాను. డ్రయివరు నాకు తోడ్పడ్డాడు. ఉత్పల టార్చిలైటుతో, మట్టినితోడు వెయ్యటంతో సాయపడింది.

మసకగా తెల్లవారుతూ ఉండగానే పెట్టె ఒకటి దొరికింది. గుట్టుగా దానిని తీసుకుని మాకారువద్దకి వెళ్ళిపోయాము. దానిని వెలుగులో పరిశీలించాను. అది చిన్న రేకు పెట్టె. దాని వాలకాన్నిబట్టి అది ఇరవయి ముప్పయి సంవత్సరాలకిముందుది కాదని వూహించాను. పైన బాగా నలుపు రంగువేసి ఉందికాబట్టి అంతగా తుప్పుపట్ట లేదు. "బంగారుపెట్టె అన్నావే ఏదీ!" అని అడిగింది ఉత్పల. తెరిచి చూసినతర్వాత ఆలోచిద్దామన్నాను తెరిచాను. లోపల మరొక చిన్న అల్యూమినియం పెట్టె ఉంది. దానినీ తెరిచాను. అందులో ఇంచుమించు పొడిఅయిపోతున్న పాత కాగితం ఉంది. దాని మీద ఇంగ్లీషులో ఇలా రాసివుంది—

"ఇకముందు కూడా మార్లో పెట్టె కోసం వెతికేవారుంటారనుకుంటాను. నాకు అది దొరికిందికాని అది నిజంగా బంగారందికాదు. బంగారు పూత పూసింది. దానిలో విలువగల వస్తువు ఒకటే మిగి లింది. పెద్ద పచ్చరాయి! అది నేను తీసేసు కుంటున్నాను కాబట్టి పెట్టె దొరికిన సంగతి చరిత్ర పరిశోధకులకి తెలపటంలేదు! ఇదంతా ఎందుకు రాస్తున్నా ననుకుంటు న్నారా? తోటి పరిశోధకునివట్ల సాను భూతి! నా విజయం ఇతరులకి తెలుస్తుంది! పరిహాసాలంటే నాకు చిన్నప్పటినుంచీఇష్టం! నాపేరు రహస్యంగానే ఉండనియ్యండి—"

మన ఈ వేటవల్ల ఒకటే మంచి ఫలితం దక్కింది అనిపిస్తోంది. ఉత్పలతో నాకు. పరిచయం కలిగింది. కామరాజు భయం ఒకటి త్వరలో తీరిపోతుందని చెప్పటానికి సాహసిస్తున్నాను. మిమ్మల్ని ఎన్నడూ గౌర వించే మిత్రుడు, ఏ. వయ్యాపురి.

* * *

ఆరునెలల్లో వయ్యాపురి చెప్పినంతా అయింది, చాలామందికి ఇష్టంలేకపోయినా

[ఇది నాకు ఆశీర్వాదం చెప్పిన కథ తక్కిన విషయాలమాటెమోకాని 1687 లో తుఫానుమాత్రం నిజమయినదేనని 'తనిఖీ చేసి తెలుసుకున్నాను. జి. ఆర్.] ●